# రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా

# గడ్డం రాజశేఖర్ నియామకం

- గాంధీభవన్‌లో నియామక ఉత్తర్వులు జారీ
- ఉత్తర్వులు జారీ చేసిన టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ
- కష్టపడి పనిచేసే యువ నాయకత్వానికి దక్కిన గుర్తింపు
- క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి.. రాజశేఖర్ రాజకీయ ప్రస్థానం
- కొత్తగూడెం కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు
- ఎస్సీల హక్కుల సాధనే నా లక్ష్యం: గడ్డం రాజశేఖర్

**కొత్తగూడెం, మే23(నినాదం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన చురుకైన యువ నాయకుడు, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం రాజశేఖర్‌కు పార్టీ అధిష్టానంలో కీలక బాధ్యత దక్కింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా ఆయన నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆదివారం అధికారికంగా నియామక ఉత్తర్వులను విడుదల చేశారు. నిబద్ధతతో పనిచేసే దళిత యువ నాయకుడికి రాష్ట్ర స్థాయి పదవి దక్కడంపై జిల్లా కాంగ్రెస్ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయి.



### క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి..

తరతరాలుగా కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడిన సంప్రదాయ కుటుంబం నుంచి వచ్చిన గడ్డం రాజశేఖర్, విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై పోరాడుతూ రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 2018లో ఎన్ఎస్‌యూఐ కొత్తగూడెం నియోజకవర్గ జనరల్ సెక్రెటరీగా విద్యార్థి విభాగాన్ని బలోపేతం చేశారు. 2020లో జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుండి పోటీ చేసి, ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించి అందరి దృష్టిని ఆకర్షించారు. 2024 యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్ష పదవికి గట్టి పోటీ ఇచ్చి, ప్రస్తుతం జిల్లా ఉపాధ్యక్షుడిగా యువతను నడిపిస్తున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు క్షేత్రస్థాయిలో ఆయన చేసిన పోరాటాలను గుర్తించిన అధిష్టానం ఈ పదవితో గౌరవించింది.

### అండగా నిలిచిన పెద్దలకు కృతజ్ఞతలు

తన రాజకీయ ఎదుగుదలకు, ఈ అరుదైన అవకాశం దక్కడానికి సహకరించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటా దేవి ప్రసన్న, తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) చైర్మన్ పోదెం వీరయ్య గార్లకు రాజశేఖర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గడ్డం రాజశేఖర్ నియామకంతో కొత్తగూడెం, రామవరం ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు ఆయనకు పూలమాలలు వేసి, మిఠాయిలు తినిపించి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

> "పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టీపీసీసీ, యూత్ కాంగ్రెస్ పిలుపు మేరకు లాఠీ దెబ్బలకు వెరవకుండా అనేక ప్రజా పోరాటాలు నిర్వహించాను. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం (కాంగ్రెస్ ప్రభుత్వం) రావడానికి నా వంతు శ్రమించాను. నా కష్టాన్ని గుర్తించి ఈ బాధ్యతను అప్పగించిన ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్,
>
> **ఎస్సీల హక్కుల సాధనే నా లక్ష్యం....**
>
> ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యేసుపాదం థామస్ గారికి రుణపడి ఉంటాను. రాబోయే రోజుల్లో దళితుల, ఎస్సీల హక్కుల సాధనకు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నా శక్తినంతా ధారపోస్తాను."
>
> – గడ్డం రాజశేఖర్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు.